నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# నిజామాబాద్

బుధవారం 6 డిసెంబర్ 2023
WEDNESDAY, DECEMBER 6, 2023

NIZAMABAD

పేజీలు : 8
PAGES




## గులాబీ బాస్‌తో..

**మాజీ సీఎం** కేసీఆర్‌ను తాజా మాజీలు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. మాజీ మంత్రి,ఎమ్మెల్యే వేముల, మాజీ ఎమ్మెల్యేలు బాజిరెడ్డి, జీవన్‌రెడ్డి ఎర్రవల్లి ఫాంహౌస్‌లో కేసీఆర్‌తో భేటీ అయ్యారు.

## 'మిగ్‌జాం' ఎఫెక్ట్

# గజగజ..

**ఉమ్మడి జిల్లా** గజగజలాడింది. చలిగాలులతో వణికి పోయింది. 'మిగ్‌జాం' తుఫాను ప్రభావంతో వాతావరణం ఒక్కసారిగా చల్లబడింది. మంగళ వారం పొద్దంతా సూర్యుడు ముఖం చాటేశాడు. బలమైన శీతల గాలులు వీయడం, ఎండ అసలే లేకపోవడంతో జనం తీవ్రంగా ఇబ్బంది పడ్డారు. మరోవైపు, చిరుజల్లులు కురియడంతో రైతులు ఆందోళన చెందారు. కల్లాల్లో ఉన్న ధాన్యం రాసులను కాపాడుకునేందుకు ఆపసోపాలు పడ్డారు. చలి తీవ్రత కారణంగా వరినారు ఎదుగుదల ఆగిపోతుందని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆకాశం మబ్బుపట్టి ఉండడం, చలిగాలుల ప్రభావంతో వృద్ధులు, పిల్లలు వణికిపోయారు. జనం అత్యవసరమైతే తప్ప గడప దాటి బయటికి రాకపోవడంతో చాలాచోట్ల రోడ్లు నిర్మానుష్యంగా కనిపించాయి. ఒక్కసారిగా వచ్చే వాతావరణ మార్పులతో అనారోగ్య సమస్యలు తలెత్తుతాయని వైద్యులు చెబుతున్నారు. ముఖ్యంగా వృద్ధులు, చిన్నారులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

– కమ్మర్‌పల్లి/కామారెడ్డి/దోమకొండ/డిచ్‌పల్లి/ఖలీల్‌వాడి, డిసెంబర్ 5



బస్వన్నపల్లిలో కమ్ముకున్న పొగమంచు..



గాంధారిలో ధాన్యం తడువకుండా టార్పాలిన్లు కప్పిన దృశ్యం



కోటగిరిలో ధాన్యం కుప్ప చేస్తున్న రైతులు

- తుఫాన్ ప్రభావంతో చల్లబడ్డ వాతావరణం
- తీవ్ర ఇబ్బందులు పడ్డ జనం
- రైతులను ఆగం చేసిన చిరుజల్లులు
- కల్లాల్లోనే ధాన్యం రాసులు
- వరినారుకు ఇబ్బందికర 'వాతావరణం'

-లోపలి పేజీల్లో..

## ఆరోగ్యం జాగ్రత్త!

- పడిపోతున్న ఉష్ణోగ్రతలు
- చలికి తట్టుకో లేకపోతున్న ప్రజలు
- చిన్నారులు, వృద్ధులపై తీవ్రప్రభావం
- ముందస్తు జాగ్రత్తలతో ఉపశమనం
- వాహనదారులారా.. పొగమంచుతో పైలం

-మధ్యపేజీల్లో..

## కన్నుల పండువగా

- కాలభైరవుడి జన్మదిన వేడుకలు
- కొనసాగుతున్న ప్రత్యేక పూజలు



8

## అధైర్యపడొద్దు.. అండగా ఉంటా



కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న బోధన్ మాజీ ఎమ్మెల్యే షకీల్

- బీఆర్‌ఎస్ కార్యకర్తలకు షకీల్ భరోసా
- రెండు నెలల్లోనే కాంగ్రెస్ సర్కారు ఖతం
- రెండు, మూడు నెలల్లో మళ్లీ ఎన్నికలు
- కాంగ్రెస్ దౌర్జన్యాలను సహించం
- హామీల అమలు కోసం పోరాడతాం
- అనుచరులతో భేటీలో మాజీ ఎమ్మెల్యే

**'రెండు, మూడు** నెలల్లోనే మళ్లీ ఎన్నికలు వచ్చినా ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదు. పదవుల కోసం కాంగ్రెసోళ్లు ఐదు గ్రూపులుగా విడిపోయి కొట్టుకుంటున్నారు. కాంగ్రెస్ క్యాంప్ నుంచి ఎమ్మెల్యేలు పారిపోతున్నారు.. వాళ్లలో వాళ్లే కొట్టుకోవటంతో రెండు నెలల్లో ఈ కాంగ్రెస్ ప్రభుత్వం కుప్పకూలి పోతుంది. గ్యారంటీగా చెబుతున్నా.. రెండు, మూడు నెలల్లో మళ్లీ ఎన్నికలు వచ్చినా రావొచ్చు. మూడు నెలల తర్వాత కేసీఆరే ఈ రాష్ట్రానికి సీఎం కావొచ్చు.

–కార్యకర్తల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే షకీల్

-వివరాలు 8 లో..